
# టిడిపి తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీలు

**సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు**

**హాజరైన జిల్లా ప్రజా ప్రతినిధులు**

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 9**

మాజీ ఎంపీలు బీద మస్తాన్ రావు మోపిదేవి వెంకటరమణ బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అజీజ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

# ఉత్తరం.. మధుర జ్ఞాపకం

## కనుమరుగవుతున్న పోస్ట్ బాక్సులు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

తోకలేని పిట్ట ఎగరలేకపోతోంది.. 20 ఏళ్ల క్రితం ఎంతో ఆదరణ పొందిన, నిత్యజీవితంలో భాగమైన ఉత్తరం కనుమరుగైంది. ఎంతలా అంటే.. నేటి తరానికి ఉత్తరం ఎలా ఉంటుందో కూడా తెలియనంతగా దూరమైంది. సాంకేతిక పెరగడం, సెల్ఫోన్ వినియోగం విస్తృతమువ దంతో ఉత్తరం మరుగున పడిపోయింది. సమా చారం తెలుసుకోవడానికి, పంపడానికి ఉత్తరం ద్వారా రోజుల తరబడి సమయం పట్టేది. నేడు క్షణాలో చేరవేస్తున్నారు. దీంతో ఉత్తరానికి ఆదరణ తగ్గి టెక్నాలజీ విస్తృతమైంది. గతంలో పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో శుభాకాంక్షలు తెలుపుకోవడానికి, యోగక్షేమాలు, సమాచారం చేరవడానికి ఉత్తరం మధ్యవర్తిత్వం వహించేది. ఉత్తరం ద్వారానే వివరాలు తెలిసేవి. నాడు లేఖను ఆసక్తి చదివేవారు. ఇక ఉత్తరం రాయడంలో కొందరి శైలి చదివించేలా చేసేది. దీంతో రాతకు కూడా ప్రాధాన్యత ఉండేది. తమకు వచ్చే లేఖలను ఆసక్తిగా చదువుకుని భద్రం గా దాచుకునేవారు ఎందరో. గుర్తు వచ్చినప్పుడు వాటిని తీసి చదువుకుని తీపి జ్ఞాపకాలను నెమరువేసుకునేవారు.

**స్మార్ట్ ఫోన్ల జోష్.....**

స్మార్ట్ ఫోన్ జోష్ లేఖల మనుగడకు ముప్పు వచ్చింది. 24 గంటలూ స్మార్ట్ ఫోన్లతో అరకొర సందేశాలు పంపడంలోనే ఆనందాన్ని వెతుక్కుంటున్న విద్యార్థులు, యువత ఉత్తరాల ప్రాధాన్యాన్ని, అందులోని ఆనందాన్ని తెలుసుకోలేకపోతోంది. సాంకేతికత విరాజిల్లుతోన్న ఈ రోజుల్లో పాత జ్ఞాపకాల సంగతి పక్కన పెడితే, ఎలాంటి సమాచారానైనా క్షణాల్లో చేరుతుందనేది కొందరి వాదన. అప్పట్లో ఉత్తరాలు పోస్ట్ చేస్తే నాలుగైదు రోజుల తర్వాత చేరేవి. కానీ ప్రస్తుతం క్షణాల్లోనే సమాచారం వస్తోంది కదా! అని చెబుతున్నారు. మనియార్డర్ మనుగడ కరువైంది. ఫోన్పే, గూగుల్ పే వంటి సౌకర్యాలతో ఎంఓ వినియోగం కనుమరుగైంది.. జపోస్టల్ పథకాలుజ......

తపాలా కార్యాలయాల్లో ప్రస్తుతం రూ.2.35 విలువ గల పోస్టు కార్డును సామాన్యుల కోసం రూ.0.50 విక్రయిస్తున్నారు. ఇన్లాండ్ కవర్ రూ.2.50, ఎన్వలప్ రూ.5 (20 గ్రాముల వరకూ), ఆదనంగా ప్రతి 20 గ్రాములకు రూ.5 స్టాంప్ జత చేయాలి. ఆమెజాన్, ఫ్లిప్ కార్డు తదితర సౌకర్యాల తరహాలో పోస్టల్ శాఖలో పార్శిల్ డైరెక్టరేట్ సౌకర్యం ఉంది. రిజిస్టర్డ్ న్యూస్ పేపర్ రూ.0.25కు బట్వాడా. బుక్పోస్ట్ 50 గ్రాముల వరకూ రూ. ధర 4 నిర్ణయించారు. నిర్ణీత సమయానికి చేరవేసే స్పీడ్ పోస్ట్ సౌకర్యం వంటివి తపాలా శాఖలో ఉన్నాయి. పిల్లల నుంచి వయోవృద్ధుల వరకూ ప్రయోజనకర డిపాజిట్ పథకాలు ఉన్నాయి.

ఉత్తరం అద్భుతమైన జ్ఞాపకం. ప్రస్తుతం టెక్నాలజీ పెరిగే కొద్ది కాగితాన్ని పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్లకు పని చెబుతున్నారు. ప్రతి చిన్న విషయాన్ని వాట్సాప్, ఫేస్ బుక్, సెల్ఫోన్ మేసేజ్ ద్వారా చేరవేస్తున్నారు. వీటి వినియోగం పెరగడంతో లేఖ మరుగున పడిపోయింది. నేటి తరానికి వాటి గురించి తెలియజేయాల్సిన అవసరం ఉంది.

**అదో తీపి గుర్తు....**

మనలోని భావాలు, ఎదుటి వారికి నేరుగా చెప్పలేని విషయాలను ఉత్తరాల ద్వారా చక్కగా వ్యక్తీకరించవచ్చు. ఉత్తరం ఓ మధుర జ్ఞాపకం. మన తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు.. ఎవరికి రాసినా ఆదొక తీపి గుర్తు. లేఖ రాయడం, చదవటం భాషపై పట్టు పెంచు తాయి. ఈ విషయాన్ని నేటితరం యువత గుర్తించి మళ్లీ ఉత్తరాలు రాసే సంస్కృతి తీసుకురావాలి.




**శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో**

# భక్తులకు దర్శనం

**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి**



**పెన్ పవర్, కంభం పవర్ 9**

నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా అమ్మవారు చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకారంతో దర్శనమిస్తుంది. చైతన్య స్వరూపిణిగా పురాణాలు సరస్వతి దేవిని వర్ణిస్తున్నాయి. బుద్ధిని విద్యను జ్ఞానమును ప్రసాదించి తనను పూర్తి శరణాగతితో ఆరాధించే వారికి యుక్తాయుక్త విచక్షణ జ్ఞానాన్ని వివేచన శక్తిని జ్ఞాపకశక్తిని కల్పన నైపుణ్యాన్ని ప్రసాదించే తల్లి సరస్వతి దేవి . కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక దివ్య అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తున్నారు. మహిళలు అనేకమంది పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ వారు పలు ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఉపాధ్యాయుడు రాంప్రసాద్ పై హత్యాయత్నం

**మాయ మాటలు చెప్పి రాంప్రసాద్ ను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లిన ఎన్ బొంతపల్లి వాసులు.**

**కర్రలతో చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన రాంప్రసాద్.**

**హెడ్ కానిస్టేబుల్ సంఘటనా స్థలానికి చేరటంతో హత్యాయత్నం నుంచి బయటపడిన రాంప్రసాద్.**

**రాంప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు పోలీసులు.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 9**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన కొండాయిపల్లి రాంప్రసాద్ అనే ఉపాధ్యాయుడిపై అత్యాయత్నం జరిగిన సంఘటన ఆలస్యంగా తెలిసింది .కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన కొండాయిపల్లి రాంప్రసాద్ ఇదే మండలం కసినేపల్లి గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో సహోపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు .అయితే ఈ నెల 7వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో నల్లగుంట్ల పంచాయతీలోని ఎన్ బొంతపల్లి గ్రామానికి చెందిన మజ్జారి శ్రీను, మజ్జారి రవి అనే ఇరువురు వ్యక్తులు ఈనెల 7వ తేదీన కొమరోలు కు వచ్చారు. కొమరోలు లోని ఒక ఆర్ఎంపి వైద్యశాల వద్ద ఉన్న రాంప్రసాద్ తో మాట్లాడుతూ తమ వద్ద నాణ్యమైన మేక పిల్లలు ఉన్నాయని, వాటిని విక్రయిస్తామని చెప్పారు. దీనితో రాంప్రసాద్ మేక పిల్లలను చూసి ధర నిర్ణయిస్తానని చెప్పడంతో వారు మేక పిల్లలు పొలంలో మేత మేస్తూ ఉన్నాయని చెప్పి రాంప్రసాద్ను పురుషోత్తముని పల్లె సమీపంలో ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు .అయితే నిర్మానుష్యమైన ప్రదేశంలో రాంప్రసాద్ పై శ్రీను రవి కర్రలతో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డారు. తన కూతురితో అసభ్యకరంగా ఎందుకు మాట్లాడుతున్నావు అని ,తన భార్యకు, తన కూతురికి ఫోన్ చేసి ఎందుకు ఇబ్బంది పెడుతున్నావు అంటూ వారు ప్రశ్నిస్తూ రాంప్రసాద్ పై కర్రలతో దాడి చేశారు. తనకు మీ కుటుంబంతో ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నప్పటికీ వారు వినిపించుకోకుండా రాంప్రసాద్ తనపై కర్రలతో తీవ్రంగా కొడుతూ హత్యాయత్నానికి పాల్పడ్డారు. అయితే అదృష్టవశాత్తు ఆ సమయానికి ఆ దారిలో వస్తున్న హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి కి కేకలు వినిపించడంతో ఆయన సంఘటనా స్థలం చేరుకొని రాంప్రసాద్ ను వారి నుంచి కాపాడి సమస్య ఏమైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, అంతే తప్ప నిర్మానుష్య ప్రదేశానికి వ్యక్తిని తీసుకువచ్చి దాడికి పాల్పడడం చట్టరీత్యా నేరమని వారికి హెచ్చరించి, తీవ్రంగా గాయపడి ఉన్న రాంప్రసాద్ ను కొమరోలు పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాంప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్ బొంతపల్లి గ్రామానికి చెందిన మజారి శ్రీను ,మజారి రవి అనే ఇరువురి పై కేసు నమోదు చేసి తీవ్రంగా గాయపడి రక్త స్రావంతో ఉన్న ఉపాధ్యాయుడు రాంప్రసాద్ ను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, రాంప్రసాద్ కు తలపై 15 కుట్లు పడ్డాయని ,ఆ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు . సమయానికి హెడ్ కానిస్టేబుల్ సంఘటన స్థలానికి చేరుకోకపోయి ఉన్నట్లయితే వారు రాంప్రసాద్ ను శ్రీను రవి హత్య చేసే వారిని, అల్లినగరం గ్రామ ప్రజలు, రాంప్రసాద్ తల్లి ,బంధువులు తెలిపారు.

**బిపిసిఎల్ నిర్మాణంపై**

# ఎమ్మెల్యే ఇంటూరి హర్షం

**కేంద్రానికి చంద్రబాబుకు**

**ధన్యవాదాలు తెలిపిన ఇంటూరి**

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

కందుకూరు నియోజకవర్గంలో 65 వేల కోట్ల భారీ పెట్టుబడులతో బీపీసీఎల్ .,(భారత పెట్రోలియం కెమికల్స్ లిమిటెడ్) కర్మాగారంను రామాయపట్నం పోర్టు వద్ద ఏర్పాటు చేయనున్న తరుణంలో, ఈ భారీ కర్మగార సాకారానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వ బాధ్యులకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, బహుముఖ పారిశ్రామికీకరణ అభివృద్ధికి ఆద్యుడు, నారా చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి భారీ పరిశ్రమ నిర్మాణం జరగడం వల్ల నియోజకవర్గంతో పాటు, పక్క నియోజకవర్గాలకు కూడా దాదాపు 30 వేల పైచిలుకు ఉద్యోగాలు లభ్యమవుతాయని, దీంతో కందుకూరు పారిశ్రామికీకరణలో ప్రథమ స్థానంలో ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. ఈ ప్రాజెక్టు త్వరలోనే సాకారం అవుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.



# రోడ్డు విస్తరణ ప్రాజెక్టు నివేదికను సమగ్రంగా రూపొందించాలి





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 9**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ – కైప – గిద్దలూరు సెక్షన్ ఎన్ హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికను సమగ్రం గా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎన్.హెచ్.ఏ.ఐ, ఆర్ అండ్ బి, ఆర్.డబ్ల్యూఎస్., వ్యవసాయ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర అధికారులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ – కైప – గిద్దలూరు సెక్షన్ ఎన్ హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ ఈ ప్రాజెక్ కు సంబంధించి ప్రకాశం జిల్లా పరిధిలో 24.028 కి.మీ వుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బుగ్గ – కైప – గిద్దలూరు సెక్షన్ ఎన్ హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనుల ప్రాజెక్ట్ కు సంబంధించి సంబంధిత అధికారులు జాయింట్ పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పిడి పద్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానందం, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడసేవలో పాల్గొనడం జన్మజన్మల పుణ్యఫలం

**సర్పంచ్ మోహనప్రియ**





**ఏర్పేడు - పెన్‌పవర్, అక్టోబరు 09**

తిరుమలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కలియుగ ప్రత్యక్షదైవం దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన గరుడవాహన సేవలో పద్మావతి అమ్మవారి వేషధారణలో సర్పంచ్ మోహనప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహనప్రియ మాట్లాడుతూ ఎన్నో జన్మజన్మల పుణ్యఫలమే ఈనాడు ఆ దేవ దేవునికి సేవ చేసుకునే భాగ్యం నాకు కలిగిందని తెలియచేసారు.

## జనసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 9**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలను బెస్తవారిపేట జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన ప్రకాశం జిల్లా కార్యదర్శి లంకా నరసింహరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు నియోజక వర్గం శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలను జనసేన మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మరియు జనసేన పార్టీ మండల స్థాయి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్తకార్యదర్శిబాలరంగయ్య, మండల అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, మండలనాయకులుదుమ్మనిచెన్నయ్య, సంకుల వెంకటేశ్వర్లు, భూపాల్, బాలేశ్వర్, నారాయణ, నాగేంద్ర, విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ ఆర్టీసీ డియం

**కావలి పెన్ పవర్ అక్టోబర్ 9**

ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు , సూచనలు 9959225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని , వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు









**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 9**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


**అన్న క్యాంటిన్ లో**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని అన్న క్యాంటిన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి అన్న క్యాంటిన్ సిబ్బందికి, నాయకులకు పంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ఆశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా భారీగా ప్లెక్సీలు ,కటౌను ఏర్పాటు చేశారు ఏ ప్రాంతం సందు లేకుండా ప్లెక్సీలతో నిండిపోయింది

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో**

ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్ లో బుధవారం ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రోగుల కు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా , గిద్దలూరు ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షుడు కొప్పుల నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకటరామాంజనేయులు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పూ రీ శ్రీనివాసులు,జిల్లా ఒ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము,జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్,యువ నాయకులు కె కృష్ణ,సీనియర్ నాయకులు శివ పురం రవి కుమార్,సీనియర్ నాయకులు రమేష్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, టీడీపీ నాయకులు,జన సేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతిదేవి అలంకరణలో శ్రీ కోట సత్యమాంబాదేవి





**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 9:**

బేస్తవారిపేట మండలం గొట్టమిల్ల గ్రామ సమీపంలోని శ్రీ కోటా సత్యమాంబా దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు శ్రీ కోటా సత్యమాంబాదేవిని బుధవారం శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారిని భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో పలువురు చిన్నారులకు వారి తల్లిదండ్రులు విద్యాభ్యాసం చేయించారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు, కాయ కర్పూరాలు అందజేసి అమ్మవారి అనుగ్రహం పొందారు. అన్నం శ్రీనివాసులు, వెంగళరావు మరియు రమణ స్వామి లు అమ్మవారిని శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారిగా అలంకరింప చేశారు. బేస్తవారిపేటకు చెందిన ఉభయ దాతలు సాదు లక్ష్మీ రంగయ్య, భారతి దంపతులు మరియు టీవీఎస్పి శర్మ దంపతులు పలువురు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట,అర్ధవీడు, గిద్దలూరు, మార్కాపురం తదితర మండలాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకుఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాటు చేసి అమ్మవారి తీర్థ, ప్రసాదలను అందజేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం వేళ ఆలయ ఆవరణలో పలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.

## వాకాను పరామర్శించిన సైదా



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 9**

మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి ని బుధవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పరామర్శించారు వాకా వెంకటరెడ్డి మాతృమూర్తి కోటమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు ఈ సందర్భంగా సైదా మర్రిపూడి మండలం లోని గుండ్లసముద్రం గ్రామానికి వెళ్లి ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని పరామర్శించి, తన సానుభూతిని తెలిపారు వాకాను పరామర్శించిన వారిలో సైదా తో పాటు సంతనూతలపాడు నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాలపర్తి వి జేష్ రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె వెంకటకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

**మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్**



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 9**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు బుధవారం నాడు మండల కేంద్రమైన పొదిలి, మరియు ఓబులక్కపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వ పథకాలు వాటిని వినియోగించుకునే విధానాల గురించి వివరించారు అలాగే ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి, ఆయా పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలిపారు. రైతులు వ్యవసాయపరంగా ఎటువంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న వాటిని తమ దృష్టికి తీసుకుని వచ్చి అవసరమైన సలహాలు సూచనలు పొందాలని వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోకూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం






**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 9**

మండలంలోని పోకూరు గ్రామ రైతు సేవ కేంద్రం నందు " పొలం పిలుస్తోంది" కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ శాఖాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ పాల్గొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిక మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ప్రతి మంగళవారం బుధవారం వ్యవసాయ , అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు, పొలం బాట పట్టి, పంట సాగుపై చర్చలు జరిపి, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించటం జరుగుతుందని తెలిపారు. క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించటం తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికరాదాయం దశగా ప్రోత్సహించటం మరియు గ్రామంలో సాగుచేసిన ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు వల్ల ఉపయోగాలు రైతులకు వివరించారు . ప్రయోగాత్మకంగా సాగు చేసుకోవటానికి విబిఎన్-8 మినుము విత్తనాలు మినికిట్స్ రైతులకు పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖాధికారి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. అలాగే సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులందరూ కూడా రసాయనక ఎరువులు క్రమేపి తగ్గించి సేంద్రియ ఎరువుల వాడుకోవాలని సూచించారు. నానో యూరియా మరియు నానో డిఏపి వాటి వాడకం గురించి వివరించారు. పోకూరు గ్రామంలో సాగుచేసిన మినుము పంటను రైతులతో కలిసి పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు వి.ఖాదర్ భాష, వై .సుష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

## బిందు, తుంపర సేద్యం నీటి ఎద్దడి సమయంలో ఉపయోగపడుతుందని సూక్ష్మ నీటి యాజమాన్య శాఖాధికారి మోహన్ కృష్ణ



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 9**

గిద్దలూరు మండలం కొమ్మునూరు, పొదలకొండపల్లి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ లో 25 శాతం రాయితీ మీద పప్పు శనగలు అక్టోబర్ 14 నుండి రిజిస్ట్రేషన్ చేస్తారని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాజి-11 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 9400/- సబ్సిడీ రూ. 2350/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 7050/- లని కె ఏ కే -2 రకం పూర్తి ఖరీదు(క్వింటా) రూ. 12100/- సబ్సిడీ రూ. 3025/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 9075/- అని తెలిపారు. సూక్ష్మ నీటి యాజమాన్య శాఖాధికారి మోహన్ కృష్ణ మాట్లాడుతూ బిందు , తుంపర సేద్యం నీటి ఎద్దడి ఉన్నప్పుడు బాగా ఉపయోగపడుతుందని, ప్రస్తుతం ప్రభుత్వ ద్వారా 90 శాతం రాయితీ మీద బిందు సేద్యం పరికరాలు ఇస్తున్నామన్నారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, పత్తి, పొగాకు, పసుపు మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతుల కు వివరించారు.



# సర్వం డిజిటల్ మయం

## పెరిగిన డిజిటల్ చెల్లింపులు -క్రమంగా తగ్గుతున్న నగదు లావాదేవీలు

### చిరు వ్యాపారుల నుంచి బడా షాపింగ్ మాల్స్ వరకు అదే జోరు







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం నెల్లూరు అక్టోబర్ 9:**

చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా.. డెబిట్, క్రెడిట్ కార్డులు, సెల్ఫోన్ అందుబాటులో ఉంటే చాలా కావాల్సినవి కొనుక్కోవచ్చు. పాల ప్యాకెట్లు తీసుకోవచ్చు.. హోటల్లో తినొచ్చు.. వేడివేడి టీ తాగొచ్చు.. మార్కెట్లో కూరగాయలు కొనొచ్చు.. చేతిలో సెల్ ఉండి అందులో ఫోన్ పే, గూగుల్ పే, యోనో వంటి యాప్లు ఉంటే చాలు ఏ సమయంలో అయినా.. ఎక్కడైనా సర్వైవ్ అయిపోవచ్చు. ప్రపంచం డిజిటల్ మయంగా మారడంతో వీధి వ్యాపారులు.. సందుల్లో బుట్టల్లో కూరగాయలు విక్రయించే వారు సైతం డిజిటల్ పేమెంట్లపై మక్కువ చూపిస్తున్నారు. ఎక్కడ చూసినా ఆన్లైన్ చెల్లింపులకు తెర తీస్తున్నారు.

**పెరిగిన డిజిటల్ చెల్లింపులు..:** అన్ని ప్రాంతాలలోనూ బ్యాంకులకు వెళ్లే అవసరం తగ్గింది..యూపీఐ లావాదేవీలు విని యోగం పెరిగిన తరువాత కలెక్షన్ కూడా యూపీఐ ట్రాన్సాక్షన్ ద్వారా చెల్లిస్తున్నారు. కౌంటర్ సేల్స్ కూడా ప్రతి రోజు బ్యాంకుకు వెళ్లి చెల్లించాల్సిన పనిలేదు. ఖాతాదారులు నేరుగా మా ఖాతాల్లోకి నగదు ట్రాన్స్ఫర్ చేస్తుండడం తో మాకు లావాదేవీలు సులువయ్యాయి.

చివరకు తోపుడు బండ్లు, గంపలపై పండ్లు అమ్ము కునే చిన్న చిన్న వ్యాపారులు కూడా ఫోన్ పే అం టున్నారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం తదితర థర్డ్ పార్టీ యాప్ సాయంతో ప్రజలు ఆన్లైన్ లావాదేవీలను సులభంగా చేస్తున్నారు. తక్కువ పరిధిలో సురక్షితమైన చెల్లింపులు జరుగుతుండటంతో వీటికి ఆదరణ లభిస్తోంది. కిరాణా, నిత్యావసరాలు, పెట్రోలు తదితర సామగ్రి మొదలుకొని మొబైల్, డీటీహెచ్ రీచార్జులు, విద్యుత్, గ్యాస్ బిల్లులు, రుణాల చెల్లింపులు, నగదు బదిలీలు తదితర అవసరాలన్నింటికీ వీటినే ఉపయోగిస్తున్నారు.

**బ్యాంకుల్లో డిజిటల్ కే ప్రాధాన్యం..:** బ్యాంకుల్లో సైతం డిజిటల్ లావాదేవీలకే 60 శాతం మంది డిజిటల్ ద్వారానే చెల్లిస్తున్నారు

**చిల్లర సమస్యకు పరిష్కారం...:** డిజిటల్ చెల్లింపుల ద్వారా చిల్లర సమస్యకు పరిష్కారం దొరికినట్లయింది. గతంలో పదో, పదిహేను రూపాయలో ఖర్చుచేసి చెల్లింపునకు రూ.వంద నోటు ఇస్తే చిల్లర ఇచ్చేందుకు దుకాణ నిర్వాహకులు ఇబ్బంది పడేవారు. ఇప్పుడు యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తుండ డంతో అటు వినియోగదారుడికి, ఇటు వ్యాపారికి ఎటువంటి ఇబ్బంది లేనట్లయింది. నగదు లావాదేవీలు చాలావరకు తగ్గిపోయాయి. ఎవరికి ఎలాంటి అవసరమొచ్చినా నేరుగా బ్యాంకు నుంచి ట్రాన్స్ ఫర్ చేస్తున్నారు. అయితే ఈక్రమంలో భద్రతకు ప్రాధాన్యమివ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆదమరిస్తే ఖాతా మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంటుందని చెబుతున్నారు. కొంతమంది నకిలీ వ్యక్తులు బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఓటీపీలు, పిన్ నంబర్లు అడిగితే పొరపాటున కూడా చెప్పొద్దని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. అలా అడిగితే తక్షణమే ఫోన్ కట్ చేసి బ్యాం కులో సంప్రదించాలని సూచిస్తున్నారు.

## పొలం పిలుస్తోంది

# రైతులకు అవగాహన

### ఏవో షేక్ .మొహమ్మద్.






**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 9**

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ తెలిపారు. బుధవారం అర్ధవీడు మండలంలోని దొనకొండ నాగులవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ మొక్కజొన్న సాగుచేసే రైతులు విత్తనోత్పత్తి కంపనీ ల నుండి అగ్రిమెంట్ బాండులు తీసుకొని సాగు చేయాలని కోరారు .అగ్రిమెంట్ లో విత్తన రకము లాట్ నంబరు దిగుబడి, రేటు వంటి వివరాలు రాయించి సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఖాళీ బాండు పేపర్లు పై సంతకాలు చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ తరపున పుల్లారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులురవికాంత్ మహేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వాకా వెంకటరెడ్డికి సైదా పరామర్శ



**మద్రిపూడి పెన్ పవర్, అక్టోబర్ 9**

మద్రిపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాక వెంకట్ రెడ్డి మాతృమూర్తి కోటమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలపర్తి విజెష్ రాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి లు మద్రిపూడి మండలంలోని వారి స్వగ్రామమైన గుండ్లసముద్రం వెళ్లి పరామర్శించి ఓదార్చారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

మండలంలోని ఓగూరు, వెంకటాద్రి పాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు, వి రాము మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలన్నింటిని ఒకే చోటికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలియజేసారు. పలుకూరు, మహాదేవపురం,మోపాడు (పి ఎ సి ఎస్ ),ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామాలలో ఎరువులను జిల్లా మార్క్ ఫెడ్ వారికి సంబధిత సెక్రెటరీ ఏ ఏ ఎరువులు ఎంత పరిమాణంలో కావాలో ఇండెంట్ పెట్టుకొని తద్వారా ఎరువులు తెప్పించుకోవాలని తెలియజేసారు. పంట వేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈ పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు, తద్వారా రాబోయే రోజుల్లో పంట నష్టపోయిన, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్,మరియు కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అని తెలియజేసారు, మినుము వేసే రైతులకు మినుములు 285 పాకెట్స్ మినిట్స్ కె ఎన్ ఎం 8 రకం వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో వున్నాయని తెలియజేసారు. కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డా.జె.జ్యోతి మినుము, శనగ వేయు రైతులు తప్పనిసరిగా సూడోమోనాస్, ట్రై కోడేర్మా విరిడి తో 10 గ్రాములు ఒక కేజి విత్తనంకు,, విత్తన శుద్ధి చేసి విత్తుకొనినచో వేరు కుళ్ళు తెగులు రాకుండా కాపాడుకోవచ్చు అని, అలాగే ఎన్ బి జి 766 శనగలు (మిషన్ కోత రకం) కావాలసిన రైతులు కె వి కె ఆఫీసు లో సంప్రదించి తీసుకోవచ్చునని తెలియజేసారు. మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ ఈ.చెన్నకేశవలు మాట్లాడుతూ గొర్రెలు మేకలు పోషకులకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద 1నుండి 4కోట్లు వరకు 50 శాతం రాయితీ తో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు, పై కార్యక్రమంలో, , కె వి కె శాస్త్రవేత్త డా ,మయాంక్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి బి.లక్ష్మి నారాయణ , ప్రకృతి వ్యవసాయ అధికారులు పి మాధవ, సి హెచ్ రాజా మరియు రెండు గ్రామాల ,గ్రామ వ్యవసాయ సహాయకులు కె శరత్ కుమార్, ఎం.నాగరాజుమరియు రెండు గ్రామాల రైతులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో శ్రీ వాసవి మాత



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

కందుకూరు పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల్లో బుధవారం మూల నక్షత్రం కావడంతో భక్తులకు వాసవి అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు బాలయ్య స్వామి, రాజా స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు, మూల మంత్ర హోమం నిర్వహించారు. ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహ, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూలా నక్షత్రం సందర్భంగా బాల బాలికలచే సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు నూతనంగా చేయించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రజిత సింహ వాహన కవచాన్ని వెంకటనారాయణ బజార్ లో ఉన్న రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జై వాసవి నినాదాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేర్చారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం పటించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మానుగుంట



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

మాజీ పార్లమెంటు సభ్యులు మాగుంట పార్వతమ్మ దశదినకర్మ సందర్భంగా నెల్లూరు లోని మాగుంట నివాసం లో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు.

# 100రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని పూర్తి చేయాలి





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 9**

100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా , అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులతో సమావేశమై వందరోజుల ప్రణాళికల లక్ష్యాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తీ చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించేందుకు వారం వారం లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి జీరోగా ఉండకూడదని, వంద శాతం లక్షాన్ని సాధించేలా సంబంధింత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో చూపిన పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. అలాగే హౌసింగ్ శాఖ అధికారులు గృహ నిర్మాణాల పురోగతిపై దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, డిఆర్డిఏ పిడి శ్రీమతి వసుంధర, మెప్మ పిడి శ్రీ రవి కుమార్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, ఎపిఎంఐపి పిడి రమణ, డిపిఓ వెంకట నాయుడు, డిటీసి సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఈ దేవానందం తదితరులు పాల్గొన్నారు.

## బడిపాటి కోటయ్య నేత్ర దానం

**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 9**

పుల్లలచెరువు కు చెందిన బడిపాటి కోటయ్య నేత్రదానం చేశారు. సామాన్య కూలీ కుటుంభం నుంచి వచ్చిన ఆయన మరణం తరువాత నేత్రాలు దానం చేసేందుకు కుమారులు బడిపాటి వెంకటయ్య, గురవయ్య అంగీకరించారు. కొద్దిరోజులు గా అనారోగ్యం తో ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న కోటయ్య బుధవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న ఎల్. వీ ప్రసాద్ కంటి వైద్యశాల ప్రతినిధులు వైద్యశాల వద్దకు వచ్చి నేత్రాలు దానం చేయమని కోరారు. అందుకు కుమారులు అంగీకరించటంతో ప్రక్రియ పూర్తి చేశారు. మరణించిన తరువాత కూడా మరొకరికి చూపు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన కుటుంభ సభ్యులను పలువురు అభినందించారు.



## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకి సేవ



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాల ఆలయ ఈవో కృష్ణవేణి ఆధ్వర్యంలోఎంతో వైభవంగా జరుగుతున్నాయి.ఏడవరోజు బుధవారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు.అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి, అమ్మవారి కి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు.ఉభయదాతలు కుందురు రమణారెడ్డి ధర్మపత్ని ఈశ్వరమ్మ, రవ్వా శ్రీనివాసులు ధర్మపత్ని అరుణ, గాండ్ల శ్రీనివాసులు ధర్మపత్ని పద్మావతి, సోమిశెట్టి శివకుమార్ ధర్మపత్ని ప్రేమ ప్రవల్లిక,బొట్లగూడూరు శేషగిరి ధర్మపత్ని నాగ శైలిజ, దారుకుమల్లి వెంకట నరసారెడ్డి ధర్మపత్ని వెంకటలక్ష్మి, అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళ వాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్యమండలి వారిచే కోలాటం, పడమటి బలిజ పాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రులు కావడంతో అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిపూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -సిఐ వెంకటేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉప్పు చెరువు ప్రాంతంలో పలు అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. సైబర్ నేరాలు, దొంగతనాలు గురించి వెహికల్స్ త్రిబుల్ రైడింగ్ గురించి అవగాహన కల్పించారు. దసరా సెలవులు కారణంగా పిల్లలు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, సరదా కోసం ఈతకు వెళ్ళ నివ్వ వద్దని ప్రమాదాలను కోరి తెచ్చుకోవద్దని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చిన్నపిల్లలను వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు బజారులో రూ.49 కే కిలో టమోటా : డి.ఎస్.ఓ. శంకర్





**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 09 :**

చిత్తూరు నగరంలోని రైతు బజార్లో కిలో టమోటా రూ.49 కే విక్రయించే కేంద్రాన్ని జిల్లా పౌర సరఫరాల అధికారి శంకర్, జిల్లా మేనేజర్ బాలకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడి పరమేశ్వర్, బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టమాటో ధరల నియంత్రణలో భాగంగా రైతు బజార్లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు రూ.49 కె మొదటి రకం, రూ.35 కే రెండో రకం టమాటాను అందుబాటులోకి తీసుకు వచ్చిదన్నారు. సన్ఫవర్ ఆయిల్ ను రూ.129 కే అందుబాటులోకి తెచ్చింది అన్నారు. ప్రతి ఒక్క వినియోగ దారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వసతి కల్పన పై విద్యార్థుల అభిప్రాయ సేకరణ



**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 09 :**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలల్లో వసతి కల్పన పై విద్యార్థుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని డీఈవో ఆదేశాల మేరకు చిత్తూరు మండల పరిధిలో సిఆర్పిలు బుధవారం ఉదయం 8 నుండి నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని 14, 48, 26 తదితర వార్డుల్లో ఏడు మంది సీఆర్పీలు పర్యటించి విద్యార్థుల అభిప్రాయాలను సేకరించి నివేదికలను జిల్లా కలెక్టర్కు ఎంఈఓ ద్వారా పంపించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఐటీ కోర్సును ప్రారంభించాలని, సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం మూసివేసిన అప్పర్ ప్రైమరీ పాఠశాలలను తిరిగి పునః ప్రారంభించాలని కోరారు. పాఠశాలల్లో వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేసేలా, క్రీడల కోసం క్రీడా మైదానం ను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతోపాటు విద్యార్థులకు ట్యాబులను కూడా అందుబాటులోకి తీసుకురావాలని వారి అభిప్రాయాలను వ్యక్తపరచారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు బిందు, నంద, యమునా, లత, గీత, నందీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తోటపాళ్యంలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక



**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 09 :**

చిత్తూరు నగరంలోని తోటపాళ్యం లో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 నుండి 1 గంట వరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఈ. సుబ్రమణ్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి బుధవారం విద్యుత్ సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులు ఏదైనా సమస్యలు ఉంటే ఈ పరిష్కార వేదికలో అర్జీలు సమర్పిస్తే వారి సమస్యలను సమగ్ర విచారణ జరిపి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో వచ్చిన సమస్యలను కూడా సాధ్యమైనంతవరకు పరిష్కరించడం జరిగిందన్నారు. పరిష్కారం కానీ సమస్యలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని ఉన్నత స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి

### టీం మిషన్ మేనేజర్ రమణ

**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 09**



మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని చిత్తూరు నగరపాలక సంస్థ టీం మిషన్ మేనేజర్ రమణ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మీడియాకు వెల్లడిస్తూ మెప్మా లో మహిళ సంఘాలు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మహిళల ఆర్థిక సామాజిక సుస్థిరత సాధించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. బ్యాంక్ లింకేజీ, ఆర్థిక రుణ సహాయం అందించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు.

## ప్రపంచంలోని తపాలా శాఖలన్నింటిలో

# భారత తపాలా శాఖ రారాజు లాంటిది

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు. పి స్వరూప రెడ్డి









**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 9**

మానవ నిత్య జీవితంలో మమేకమై సామాన్యుల నుండి సమున్నత స్థానంలో ఉన్న వాళ్ల అందరికీ ఒకే విధంగా సేవలు అందిస్తూ, మహానగరాల నుండి మారుమూల గ్రామాలు, కొండ కోనలకు సైతం నిస్వార్ధంగా సేవలందించే శాఖ "తపాలా శాఖ ఉత్తరాలలో చేతి రాతను చదువుతుంటే వాటిలో అవతల వారి రూపం కనిపించేది. అక్షరాలను తడిమితే వారి స్పర్శ తెలిసేది. ఈనాటి వాట్సప్ మెసేజ్ లలో ఆప్యాయత ఎక్కడుంది. ఒకవైపు ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ కారణంగా సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర సాంకేతిక సాధనాలు అందుబాటులోకి వచ్చాక ఉత్తరం కనుమరుగైపోతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు. పి స్వరూప రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజానాట్యమండలి నిర్వహించిన కార్యక్రమంలో స్వరూప రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తోకలేని పిట్ట తొంభై ఊర్లు తిగిందని ఉత్తరాలపై ఓ సామెత ఉందని , సమాచార రంగంలో రానురాను విప్లవాత్మక మార్పులు వచ్చాయని. ఉత్తరం ప్రాధాన్యం తగ్గిన నేపథ్యంలో మార్పులను అందిపుచ్చుకుంటూ మనుగడను కొనసాగిస్తూనే ప్రత్యేకతను నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు తపాలశాఖ. పావురాల ద్వారా బట్వాడానుంచి.. స్పీడుపోస్టు.. ఈ-మెయిల్ ఇలా దూసుకెళ్తున్న తపాలవ్యవస్థ ఉత్తర ప్రత్యుత్తరాల వారధులుగా తన ఉనికిని నిలబెట్టుకుంటుందన్నారు. గతంలో సమాచార మార్పిడికి , క్షేమ సమాచారము తెలుసుకునేందుకు పోస్టు కార్డే(ఉత్తరము) ప్రధాన ఆధారము.పేదల నుండి ధనికుల వరకు ఎక్కువగా దీనిపైనే ఆధారపడేవారన్నారు . కాలగమనంలో వచ్చిన మార్పులు దీనిపై పెను ప్రభావం చూపాయన్నారు . ప్రస్తుతము పోస్టుకార్డు మనుగడకోసం పోరాడుతోందని . సెల్ ఫోన్లు , కంప్యూటర్లు , ఇతర సాంకేతిక సాధనాలు అందుబాటులోకి వచ్చాక దీని అవసరము తగ్గిపోయిందన్నారు . ఇ-మెయిల్స్ చాలావరకు ప్రస్తుతం పోస్టుకార్డు పాత్రను పోషిస్తున్నాయని కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇప్పటికీ పోస్టుకార్డునే వినియోగిస్తున్నారన్నారు . ఒకప్పుడు ఊళ్ళో స్కూలు మాస్టర్ తర్వాత పోస్ట్ మాస్టర్ కే అత్యంత విలువ ఉండేదని.1970లు, 80లు కొడుకుల మనిఆర్డర్ల కోసం తల్లిదండ్రుల కళ్లు కాయలు కాచేలా చేశాయని. నిరుద్యోగ భారతంలో కొడుకు ఉద్యోగం సంపాదించి ఎంతో కొంత పంపితేనే జరుగుబాటైన ఇళ్లు. ఆ రోజుల్లో అకౌంట్లు ఎవరికీ ట్రాన్స్ఫర్లు ఎవరికీ ఫోన్ పే లు ఎవరికీ వుండేవికావని.అన్నింటికీ పోస్టల్ సిబ్బందే పరిష్కార మార్గంగా ఉండేవారన్నారు. యూనివర్సల్ పోస్టల్ యూనియన్" 1874 సంవత్సరములో 'బెర్న్' నగరములో ఏర్పాటు చేయబడిందని.1969 లో టోక్యో లో జరిగిన మహా సభలో "యూనివర్సల్ పోస్టల్ యూనియన్ " స్థాపించబడిన రోజును (అక్టోబర్-9) 'ప్రపంచ తపాలా దినోత్సవం' గా పరిగణించాలని నిర్ణయించారన్నారు. 2024లో " 150 సంవత్సరాల కమ్యూనికేషన్ను ప్రారంభించడటం , దేశాలలో ప్రజలను సాధికారత చేయడం ".అనే ఇతివృత్తంతో పోస్టల్ దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ఆపరేషన్ యారో ద్వారా తపాలా శాఖ భారత దేశంలో తన ఉనికిని కాపాడుకోగలిగిందని.ప్రస్తుతం పలు పొదుపు పథకాలని కూడా తపాలా శాఖ నిర్వహిస్తుందన్నారు. ఇప్పుడు ఇతర మార్గాల ద్వారా సమాచారం ఎంత త్వరగా వచ్చినా,పోస్టుమ్యాన్ తెచ్చిన ఉత్తరంతో ఉన్న అనుబంధం వేరు.అని అప్పట్లో టెలిగ్రామ్ ఉన్నప్పటికీ,ప్రజలు ఎక్కవగా తపాలా శాఖపైనే ఆధారపడే వారన్నారు.టెలిగ్రామ్ వచ్చిందంటే ఏదో చెడ్డ వార్తను మోసుకొచ్చిందని భావించేవారు. అందుకే పోస్టుమ్యాన్ అంటే ఓ నమ్మకం. ఓ భరోసా యని స్వరూపరెడ్డి పేర్కొన్నారు.

## మోదీజీతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

### హర్యానాలో బీజేపీ వరసగా మూడోసారి చారిత్రాత్మక ఘన విజయం

### శ్రీకాళహస్తి లో కోలా ఆనంద్ నేతృత్వంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు






**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 09.**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ కాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో స్థానిక బిజెపి కార్యాలయం ఎదురుగా కార్యకర్తలతో కలసి సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు కాల్చడం, భారత్ మాతాకీ జై, బీజేపీ జిందాబాద్, నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడంతో కార్యాలయం ఎదురుగా సంబరాలుతో కార్యకర్తలు నూతన ఉత్తేజంతో స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ హర్యానా రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్ అంచనాలను తలక్రిందులు చేస్తూ ప్రజలు బీజేపీ కి హ్యాట్రిక్ ఘన విజయం కట్టబెట్టారు. దేశ ప్రధాని రాష్ట్రాల అభివృద్ధి, సుపరిపాలన వలన సాధించిన విజయంగా ఈ విజయోత్సవాన్ని శ్రీకాళహస్తి బీజేపీ పార్టీ కార్యాలయం ఎదురుగా కార్యకర్తలతో కలసి సంబరాలు జరుపుకున్నామని కోలా ఆనంద్ తెలిపారు. 2019 ఎన్నికలలో సాధించిన 36 శాతం నుంచి ఇప్పుడు 39.94 శాతానికి పెరిగి 48 స్థానాలు కైవసం చేసుకుంది. అదే విధంగా జమ్మూ కాశ్మీర్‌లో కూడా గణనీయంగా ఓటింగ్ శాతాన్ని పెంచుకుని, ఆ రాష్ట్రంలోని ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యాన్ని బీజేపీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందించారని, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో ప్రజలు ఆనందోత్సవాలతో బీజేపీకీ భారీ ఓటింగ్ శాతాన్ని అందించారని కోలా ఆనంద్ వెల్లడించారు. ఈ కార్ర్యమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు,తొట్టంబేడు మండల అధ్యక్షుడు వేడం కృష్ణయ్య, అబ్బారి పుల్లయ్య నాయుడు, కనపర్తి ప్రసాదు, జీవి అమర్నాథ్, పిల్లారి బతినయ్య, కన్నా వెంకటేశ్వర్లు, తిరుపాలు నాయుడు, సుబ్రమణ్యం రాజు, ధర్మయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిలు కెతినేని బాలాజీ నాయుడు, మోదుగుల నాగరాజు, జ్ఞానగారి పోలయ్య, మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, పుణ్యం డిల్లీ కుమార్, ఎమ్మిడిసెట్టి మోహన్, తానికొండ్ల భరత్ నాయుడు, కటికం చంద్ర శేఖర్, ఏపీ సీడ్స్ యూనియన్ నాయకులు ఎన్ ఈశ్వర్ రెడ్డి, పి. మునెయ్య, పసుపులేటి నాగ శేషు, చోటు, ఆర్. హరీష్ రెడ్డి, గదిపాకుల యాతీష్, కామి వెంకట్రయులు, ఇత్తడి మహేష్, సజ్జల హరీష్, కనపర్తి రవి తేజ, శ్రీధర్, నంద్ర విద్యాసాగర్, గిరిధర్ సాయి, నాని, అబ్దుల్లా ఖాన్, తదితులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న ఇండోర్ స్టేడియంకు మోక్షం ఎప్పుడు..?



**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 09**

చిత్తూరు నగరంలోని లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న ఇండోర్ స్టేడియం కు మోక్షం ఎప్పుడు..? జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ పాత భవనంలో ఇండోర్ స్టేడియం ఎన్నో సంవత్సరాలుగా అందుబాటులో ఉండేది. ప్రస్తుతం గత 14 సంవత్సరాలుగా ఈ స్టేడియం మూతపడడంతో ఈ భవనం శిథిలావస్థకు చేరింది. ఎంతోమంది ప్రభుత్వ అధికారులకు ఉదయం నుండి సాయంత్రం వరకు పని ఒత్తిళ్లకు గురి అవుతూ, ఆట విడుపు కోసం, వారి క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం ఈ ఇండోర్ గేమ్స్ ఎంతో సహాయకారిగా ఉండేది. ఈ ఇండోర్ గేమ్స్ లో లక్షలు విలువ చేసే క్రీడ పరికరాలతో ఒకప్పుడు తులతూగేది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికైనా అధికారులు ఈ ఇండోర్ గేమ్ స్టేడియం ను పునర్ నిర్మించాలని స్థానికులు, క్రీడా అభిమానులు కోరుతున్నారు.

## వీఆర్ఏల సంఘ అధ్యక్షులుగా ఖాదర్ భాషా




**బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 09**



చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులుగా ఎస్.ఖాదర్ భాషా మరియు ప్రధాన కార్యదర్శిగా గోవిందస్వామిలు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో చిత్తూరు జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కోదండన్ మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల వీఆర్ఏల కమిటీ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, కోశాధికారిగా జీవరత్నం, కార్యదర్శిగా నాగరాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు ఖాదర్ భాషా మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధాన సమస్యలు జీతాల పెంపుదల మరియు ప్రమోషన్ల గురించి ప్రత్యేక పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# కుటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం

### బొజ్జల పాలనలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతోంది.

### -తెదేపా తొట్టంబేడు మండల అధ్యక్షుడు అధ్యక్షుడు గాలి మురళి నాయుడు

**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 09**



ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించు కుంటుందన్నారు తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ తెలిపారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వందరోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చెప్పట్టడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని బి.సి హాస్టల్ లను సి.యస్.ఆర్ మరియు తన స్వంత నిధులతో అభివృద్ధి చెయ్యడం జరుగుతోందని అన్నారు. మండలంలో అంగనవాడీ భవనం నిర్మించడం, పంచాయతి లలో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించడం జరుగుతోందని అన్నారు. గోపాలన్న మనస పుత్రిక స్కిట్ట్ కళాశాలలను జె యన్ టి యు ద్వారా పునరుద్ధరణ కోసం చర్యలు చేపట్టారని తెలిపారు. ఏరియా ఆస్పత్రి వద్ద ఉన్న చెరువును ప్రజలకు ఉపయోగించేలా అభివృద్ధి చెయ్యడం జరుగుతోందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో 100కు పైగా చేసిన అభివృద్ధి మరియు సంక్షేమః కార్యక్రమాలు ప్రజల ముందు ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల చొప్పున లబ్దిదారులకు అందించామని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. బడ్జెట్ లేకుండా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుంది అని చెప్పారు. జగన్ ప్రభుత్వం దాదాపు 12 లక్షల కోట్ల అప్పు చేసి ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి నెట్టారని తెలిపారు. అయినప్పటికీ పరిపాలన దక్షత, అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. త్వరలో సూపర్ సిక్స్ హామీలో భాగంగా మహిళలకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు హామీని అమలు చేస్తారని, తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు, కుటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు.

# గోపానిపల్లిలో దొంగతనానికి పాల్పడ్డ దొంగలు

ఇంటి వెనుక వాకిలి నుంచి ఇంటిలోనికి ప్రవేశించిన దొంగలు. -ఇనుప బీరువాలో దాచిన మూడు లక్షల రూపాయలు అపహరణ. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు వీరం రెడ్డి వాసుదేవ రెడ్డి. -కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కొమరోలు పోలీసులు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి వేలిముద్రలు సేకరించిన మార్కాపురం క్లూస్ టీం బృందం.









**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 9**

కొమరోలు మండలం గోపానిపల్లె గ్రామంలో బుధవారం తెల్లవారుజామున వీరం రెడ్డి వాసుదేవ రెడ్డి అనే రైతు ఇంటిలో గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి 3 లక్షల రూపాయల నగదును అపహరించుకొని వెళ్లారు. వాసుదేవ రెడ్డి బుధవారం ఉదయం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వాసుదేవరెడ్డి గత నాలుగు రోజుల క్రితం తనకు తెలిసిన ఒక వ్యక్తికి మూడు లక్షల రూపాయలు అప్పుగా అడిగారు .ఆ మేరకు ఆ వ్యక్తి మూడు లక్షల రూపాయలు వాసుదేవ రెడ్డి ఇంటికి తెచ్చి ఇచ్చాడు .ఆ డబ్బును వాసుదేవ రెడ్డి తన ఇంటిలో గల పూర్వపు ఇనుప బీరువాలో భద్రపరిచాడు. రోజు వలె మంగళవారం రాత్రి కూడా వాసుదేవ రెడ్డి ఆయన భార్య ,కుమార్తె ఇంటి హాలులో నిద్రించారు. అయితే తెల్లవారుజామున రెండు గంటల సమయంలో వాసుదేవ రెడ్డి భార్య బాత్రూంకి వెళ్లేందుకు ఇంటి వెనుక వైపు ఉన్న తలుపు తెరిచి వెళ్ళింది. అయితే తెల్లవారిందనే భ్రమతో ఆమె ఇంటి వెనుక ఉన్న తలుపుకు గడియ పెట్టకుండా వచ్చి పడుకున్నది .గుర్తు తెలియని దొంగలు ఇంటి వెనుక వైపు ఉన్న తలుపు నుంచి ఇంటిలోనికి ప్రవేశించి మధ్య రూములో ఉన్న బీరువాను తెరుచు చూశారు. అందులో దొంగలకు నగదు ,నగలు కనిపించలేదు .దీనితో వారు అదే బీరువాలో దుస్తుల చాటున ఉన్న తాళాలు తీసుకుని సీక్రెట్ బాక్స్ ను తెరిచారు .అయినప్పటికీ వారిని నిరాశ ఎదురయింది. ఆ పక్కనే ఉన్న ఇనుప బీరువాను తెరిచేందుకు ప్రయత్నించి సఫలమయ్యారు .ఇనుప బీరువాలో దాచిన మూడు లక్షల రూపాయల నగదు తీసుకొని దొంగలు ఇంటి వెనుక తలుపు నుంచి పరారయ్యారు .అయితే ఇనుప బీరువాలో ఉన్న బంగారు చిన్న చిన్న ఆభరణాలను గాని, వాసుదేవ రెడ్డి చొక్కా జేబులో ఉన్న నగదును కానీ డ్రెస్సింగ్ టేబుల్ పై ఉన్న చిల్లర నగదును గాని దొంగలు తీసుకోలేదు .ఉదయం నిద్ర లేచిన వాసుదేవ రెడ్డి తెరిచి ఉన్న బీరువాను చూసి ఇంట్లో దొంగతనం జరిగినట్లుగా నిర్ధారించుకొని కొమరోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు .కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ సిబ్బందితో సంఘటనకి వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. సమాచారాన్ని మార్కాపురం క్లూస్ టీం కు తెలియజేశారు .ఆ మేరకు క్లూస్ టీం ఏ ఎస్ ఐ మహమ్మద్ ఇబ్రహీం, కానిస్టేబుల్ వీరాంజనేయులు వాసుదేవ రెడ్డి ఇంటికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. వాసుదేవ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అయితే దొంగతనం జరిగిన తీరును గమనిస్తే ఆ ఇంటితో బాగా పరిచయం ఉన్న వ్యక్తులే దొంగతనాన్ని పాల్పడి ఉంటారని తాము ప్రాథమికంగా భావిస్తున్నట్లుగా కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.

## టిడిపిలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యులు

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం



**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 9**

కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు గత వైసీపీ ప్రభుత్వంలో రాజ్యసభ సభ్యునిగా పనిచేసిన బీద మస్తాన్ రావు ఇటీవల తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం తెలిసినదే. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ అబ్దుల్ నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం అత్యుత్తమ అభిరుచి

### రక్తదానం చేసిన ఆంధ్ర విద్యార్థి సంఘం కార్యకర్తలు

**కావలి : పెన్ పవర్ అక్టోబర్ 9**

జాతీయ రక్తదానోత్సవాలలో భాగంగా ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు . ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అత్యుత్తమ అభిరుచి అని అన్నారు. ప్రతీ విద్యార్థి సంవత్సరంలో కనీసం ఒక్కసారి రక్తదానం చేయాలని అన్నారు. రక్తదానం చేయడమంటే, ప్రాణదానం చేయడమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ రవి ప్రకాష్ గారు, ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) కావలి కార్యకర్తలు అభిషేక్, మాహంత్ రెడ్డి,సృజన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త వెంకటాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం.





**బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 09 :**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, తంబుగాని పల్లి పంచాయతీ, కొత్త వెంకటాపురం గ్రామంలో, క్వారీ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రభుత్వ వాటర్ ట్యాంక్ నుండి నాగాలమ్మ గుడి వరకు ఐదు లక్షల రూపాయలతో 120 మీటర్లు సిమెంట్ రోడ్డును పూర్తి చేసినట్లు మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా క్వారీ మోహన్ నాయుడు మాట్లాడుతూ, తమ గ్రామం లోని రోడ్లు గతంలో బురదమయంగా ఉండేదని, ఎన్నిసార్లు గత ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదని ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ గ్రామానికి ఒక కల ఏర్పడిందని, తమ గ్రామ అభివృద్ధి పనులకు సహకరించిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కు, మండల అధ్యక్షులు ఎన్.పీ. జయప్రకాష్ నాయుడు కు తమ కొత్త వెంకటాపురం గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ ఇ గోవర్ధన్ కృష్ణ, టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, గోపాల్ నాయుడు, తిరుమల నాయుడు, వరప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

## మీ ఆత్మీయ అభిమానం మరువలేను

### *బదిలీపై వెళ్తున్న ఈవో దేవరశెట్టి బ్రహ్మయ్య -పనిచేశాను అందరి మన్ననలు పొందాను*



**పెన్ పవర్, కంభం అక్టోబర్ 9.**

ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా కంభం పంచాయతీ ఈవోగా పని చేసిన దేవరశెట్టి బ్రహ్మయ్య కొమరోలు బదిలీపై వెళ్లారు. బుధవారం సర్పంచ్ పల్నాటి బోడయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఈవో బ్రహ్మయ్య మాట్లాడుతూ మీ ఆత్మీయ అభిమానం మరువలేను అందరి సహకారంతో పని చేశాను. పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బందితో పాటు అనేకమంది ఆయన సేవలను గుర్తించి కొనియాడారు .కంభం కందుల పురం మేజర్ పంచాయతీ లలో పనిచేశారు. అందరికీ అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయన పదవీకాలంలో పని చేయడం గర్వించదగ్గ విషయం. ఇలాంటి వ్యక్తులు చాలా అరుదు సాధారణ వ్యక్తులకు చిన్న పని ఉన్నా ఆఫీస్ వద్దకు రావాలని వారి పని చేసి పెట్టి ఇబ్బందులు లేకుండా చేస్తారు. కాగా ఉద్యోగులకు ఎక్కడైనా పని చేయాల్సిందే ఉద్యోగ ధర్మంతో వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఈయన సేవలను గుర్తించి అనేకమంది ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీపీ తులసమ్మ మాజీ జెడ్పిటిసి జాకీర్ మాజీ సర్పంచ్ కొత్తపల్లి శ్రీనివాసులు కదం శ్రీనివాసులు. వార్డు సభ్యులు ఇబ్రహీం సర్పంచ్ పల్నాటి బోడయ్య ఉప సర్పంచి సయ్యద్ ఖాసిం ఇంకా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జోరుగా గొలుసు దుకాణాలలో మద్యం అమ్మకాలు..

**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 09**

మండల కేంద్రంతో పాటు గ్రామాలలో జోరుగా గొలుసు దుకాణాలులో మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. మండలంలో ని 10 గ్రామ పంచాయతీ లో ఈ గొలుసు దుకాణాలు నిర్వహణ మూడు పూలు ఆరు కాయలు అంద చందంగా నడుస్తున్నాయి. ప్రభుత్వ మద్యం షాపులు మూసివేసిన సమయాలలో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతు న్నాయి. ఈ గొలుసు దుకాణాలను తెల్లవారుజాము నుండి మొదలుకొని మళ్ళీ ప్రభుత్వ దుకాణాలు తెరిచే సమయానికి అమ్మకాలు జోరుగా సాగిస్తారు. మళ్ళీ రాత్రి ప్రభుత్వ మద్యం షాపు మూసివేసిన తర్వాత అధికంగా కూల్ డ్రింక్ షాప్స్, కిరాణా దుకాణాలు పేరు తో విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఒక్కొక్క సీసాపై 20 నుండి 50 రూపాయలు వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల కు తలొగ్గి నామమాత్రపు తనిఖీలు వల్ల ఈ వ్యవహారం జరుగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు బారులు తలపించే విధంగా సెట్టింగ్ ఏర్పాటు చేసి మరి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. కొన్ని ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఒక వ్యక్తికి మూడు సీసాలు మాత్రమే నిబంధన ఉన్నది. ఇక్కడ సిబ్బందితో ముందస్తుగా మాట్లాడుకొని ఎంత కొంత ఆదాయం చూపించి రెస్టారెంట్ యాజమాన్యం మద్యమును అక్రమంగా కొనుగోలు చేస్తారు. రెస్టారెంట్లో సిట్టింగులు ఏర్పాటు చేసి మద్యం అమ్మితే ఒక్కొక్క సీసా పై వంద రూపాయలు అదనంగా వసూలు చేస్తారు.

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదరసాలో ఫాతిమా స్వచ్ఛంద్ర సేవా సంస్థ దుప్పట్లు పంపిణీ




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 9**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకొని బుధవారం రాచర్ల మండల కేంద్రంలోని మదరసా లో ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి విద్యార్థులకు దుప్పట్లు పండ్లు తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ మదరసలోని పిల్లలు అల్లాతో దువా చేశారు . అనంతరం మదరసాలోని విద్యార్థులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఖాదర్ వలి, ఖాదర్ బాషా దూదేకుల దస్తగిరి మరియు మదరసా సభ్యులు మౌలానా పాల్గొన్నారు.

## పల్లికోనలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు





**భట్టిప్రోలు,పెన్ పవర్, అక్టోబర్ 9:**

భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామం నందలి గౌడ పాలెం రామమందిరం వద్ద దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పందిళ్లు ఏర్పాటు చేసి, అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరుపు తున్నారు.దసరా ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అయిన బుధవారం శ్రీ సరస్వతి అలంకారంలో ఉన్న అమ్మవారి ని మల్లోలు వేణుగోపాల్-మంజుల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు దంపతులచే ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమాలను గౌడ సంఘం పెద్దలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యవేక్షించారు.

## కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో దొనకొండలో పర్యటన



**దొనకొండ అక్టోబర్ 09 పెన్ పవర్**

ప్రకాశం జిల్లా కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో జి. కేశవర్ధన్ రెడ్డివారు ఇ-పంట నందు గల సూపర్వైజర్ చెక్ కార్యక్రమానికి పాల్గొని ఈ పంట నమోదు చేయటమైనది అందులో భాగంగా దొనకొండ మండలంలోని ఇండస్ట్రియల్ కారడాల్, మరియు ఏరోడ్రం, ఆఫీసు రికార్డులు భద్రపరచు గది అనంతరం సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు తదుపరి బాదాపురం గ్రామమును పొలంలో సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోఆర్డిఓ కనిగిరి జి, కేశవర్ధన్ రెడ్డి, దొనకొండ మండల తాహసిల్దార్ బి రమాదేవి, ఆర్ ఐ, నాగార్జున రెడ్డి, డిటి శ్రీనివాసులు, సర్వే ర్, భాష, సర్వర్ శ్రీను, వ్యవసాయ శాఖ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు, రెవెన్యూ శాఖ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సప్తమి రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకారం





గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 9

శరన్నవరాత్రులలో ఏడో రోజు మూల నక్షత్రం రోజు అమ్మవారు చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం రోజు అమ్మ వారిని సరస్వతి దేవిగా ఆరాధిస్తాం. త్రిశక్తి స్వరూపిణియైన దుర్గాదేవి తనలోని నిజరూపాన్ని సాక్షాత్కరింప చేయడమే మూల నక్షత్రం నాడు చేసే అలంకార విశిష్టత. చింతామణి, జ్ఞాన, నీల, ఘట, కిణి, అంతరిక్ష, మహా సరస్వతులుగా సప్త నామాలతో పూజింపబడే ఆ చదువుల తల్లి సరస్వతి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని సరస్వతీదేవి. అమ్మవారు వీణాధారి గా దర్శనమిచ్చారు. ముఖ్యమైన దేవతా మూర్తులలో సరస్వతీదేవి చదువుల తల్లిగా ఆయారాధింప బడుతుంది. ఈదేవి త్రిమూర్తులలో ఒకరైన బ్రాహ్మ దేవుని దేవేరి . వేదాలు ,పురాణాలలో సరస్వతి దేవి ప్రస్తావన విపులంగా వివరించబడింది .నవరాత్రి ఉత్సవాలలో సరస్వతీ దేవి ఆరాధన ప్రముఖంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ సరస్వతి దేవి జన్మ నక్షత్రం... మూలా నక్షత్రం సందర్భంగా సీ . పీ నవోదయ కోచింగ్ సెంటర్ డైరక్టర్ చీతిరాల ప్రసాద్ సౌజన్యంతో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అక్షరాభ్యాసానికి వచ్చిన వారికి .. చీతిరాల ప్రసాద్ ఉచితంగా పలక, బలపం...తదితర పూజా సామాగ్రి అందజేశారు. చిన్నారులతో శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

## మిత్ర పురుగులని రక్షిద్దాం



దొనకొండ అక్టోబర్ 09 పెన్ పవర్

మండలంలోని రైతు సోదరులు మిత్ర పురుగులని సంరక్షించి శత్రు పురుగులని మాత్రమే నాశనం చెయ్యాలని మండల వ్యవసాధికారి ఎన్. లక్ష్మి నారాయణ రైతులకి సూచించారు. నిన్న ఈ రోజు గంగదేవిపల్లి, పెద్దన్నపాలెం,ఎర్రబాలెం మరియు బాదపురం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులతో కలిసి ప్రత్తి, కంది పంట పొలాల్ని సందర్శించారు. ప్రత్తి పంటలో అల్లిక రెక్కల పురుగు గ్రుడ్లని, తల్లి పురుగులని రైతులకి ప్రత్యక్షంగా చూపించారు. ఇవి రసం పీల్చే పురుగులైన పచ్చదోమ, పెనుబంక, తెల్లదోమ ల పిల్లపురుగుల్ని తిని, వాటి సంఖ్య పెరగకుండా అడ్డు కుంటాయి. అందువల్ల పురుగుమందు లని ఎక్కువ సార్లు పిచికారి చేయవల్సిన పని లేదు. రైతుల పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. ఇవి చిన్న సైజు తూనిగాలాగా ఉంటాయి. ఇవి శత్రు పురుగులు ఎక్కువగా వున్నపుడు వాటి దగ్గర గుడ్లు పెడతాయి. ఆ గుడ్లు 5 రోజులలో పొదిగి లార్వాలు వస్తాయి. ఈ లార్వాలు 3 దశలలో 2 వారాల పాటు శత్రు పురుగులమీద దాడి చేసి నాశనం చేస్తాయి.

## ఉప్పలపాడులో ఈ క్రాప్ ను పరిశీలించిన ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి




పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 9

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో బుధవారం నాడు కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి ఈక్రాప్ ను పరిశీలించారు రైతులు ఆ గ్రామంలో సాగుచేసిన పంటలతో పాటు అధికారులు ఈ క్రాఫ్ యాప్ ద్వారా నమోదు చేసిన పంటలను పరిశీలించిన ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు అలాగే పంటలు సాగుచేసిన రైతులకు అవసరమైన సలహాలు సూచనలు కూడా అందించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి వెంట మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్, ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

### అమ్మవారి మూలవిరాట్ కు ముత్యాల చీరతో అలంకరణ





బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 9

బెస్తవారిపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఏడవ రోజు అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మూల నక్షత్రం అమ్మవారి జన్మదినం కావడంతో సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారిని భక్తులు భారీగా దర్శించుకున్నారు. బేస్తవారిపేట పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వారు వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్ కు రెండు లక్షల 20వేల రూపాయల విలువచేసే ముత్యాల తలంబ్రాల చీరతో అలంకరణ చేశారు. పట్టణంలోని భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్షణ స్వామి గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కా కుమార్, ఉపాధ్యక్షులు గర్రె రంగయ్య, కోశాధికారి శ్రీరామ్ సత్యం, యువజన సంఘం అధ్యక్షులు జగదీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## భాను మాస్టర్ సేవా దృక్పథం ప్రశంసనీయం

### మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్



చీరాల, అక్టోబర్ 09, పెన్ పవర్

జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్, నేతాజీ సేవాసమి తి ప్రధాన కార్యదర్శి, ఆదర్శ ఉపాధ్యాయులు పవని భాను చంద్ర మూర్తి (భాను మాస్టర్) సేవా దృక్పథం ప్రశంసనీయమ ని, పర్యావరణ పరిరక్షణకై ఆ యన ఆలోచన తీరు స్ఫూర్తి దాయకమని, చీరాల మున్సిప ల్ నూతన కమిషనర్ అబ్దుల్ రషీద్, భాను మాస్టర్ ని అభి నందించారు. బుధవారం నేతా జీ సేవా సమితి ప్రతినిధులు, చీరాల నూతన కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా, సొంత ఖర్చుతో జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి (భాను మా స్టర్) పంపిణీ చేస్తున్న గుడ్డ సంచులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రషీద్ మాట్లాడు తూ, పర్యావరణ పరిరక్షణకై, అందరూ ప్లాస్టిక్ కవర్లను వాడ టం నిషేధించి, గుడ్డ సంచుల ను వాడాలని పిలుపునిస్తూ, సొంత ఖర్చుతో గుడ్డ సంచులు పంపిణీ చేస్తూ, ఆదర్శంగా నిలి చిన భాను మాస్టర్ ఆలోచన, అందరికీ స్ఫూర్తిదాయకమన్నా రు. పర్యావరణాన్ని పరిరక్షిం చాలి అనుకునే ప్రతి ఒక్కరూ, బజారు కెళ్ళి, ఏవైనా వస్తువు లు కొనుగోలు చేసేటప్పుడు, వాటిని తెచ్చుకునేందుకు,గుడ్డ తో చేసిన సంచులను మాత్రమే తీసుకెళ్లాలని అన్నారు. 100 గుడ్డ సంచులను మున్సిపల్ సిబ్బంది కి, పంపిణీ చేసేందుకు అందజేశారు. కమిషనర్ రషీద్ మాట్లాడుతూ, ప్రజలు తమ వంతు బాధ్యతగా, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని విడనాడి, గుడ్డ సంచుల వాడకాన్ని అల వాటు చేసుకోవాలన్నారు. అ లాగే కాలువల్లో వ్యర్థాలు వే యకుండా, చెత్త తరలించే వాహనాలకు అందించాలని సూచించారు. పర్యావరణానికి ప్రమాదకరమైన రీతిలో,తయా రుచేసిన ప్లాస్టిక్ కవర్లు విక్ర యించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్షు లు చుండూరి కృష్ణ మూర్తి, సమితి ప్రతినిధులు కనపర్తి రామారావు, జిల్లా సైన్స్ అధి కారి మహమ్మద్ సాదిక్, భాను చంద్రమూర్తి,మున్సిపల్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## మాతృ శిశు మరణాలు నివారించాలి -డాక్టర్ రమ్య



కావలి, పెన్ పవర్ అక్టోబర్ 9

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రీంద బుధవారం వెంగళరావు నగర్ పి.హెచ్. సి సెంటర్ నందు పి.హెచ్.సి మరియు డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ జవహర్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రమ్య మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు రక్త హీనతను అధికమించాలని క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని తద్వారా మాతృ శిశు మరణాలు నివారించ వచ్చునని అన్నారు. గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పథకాలను వివరించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ కాల్సియం,విటమిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి,సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, సి ఓ ప్రసాద్ , సూపరవైజర్ సుగుణమ్మ , ఎ.యన్.యం లు , ఆషావర్కర్లు , గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు.

## నేకునాంబాదు గ్రామంలో పొలం పిలుస్తుంది



బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 9

బేస్తవారిపేట మండలంలోని నేకునాంబాద్ సచివాలయం పరిధిలోనీ నేకునాంబాద్ మరియు చింతల పాలెం గ్రామాలలో బుధవారం బేస్తవారిపేట మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా వరి పంట పొలాలను పరిశీలించారు. వరిలో ఆకు ముడత పురుగు గమనించటం జరిగినది. వాటి నివారణకు రైతులు నివారణ క్లోరోపైరి ఫాస్ 5 ఎంఎల్/1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలసింది గా రైతులకు తెలియజేశారు. మండల ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై డ్రిప్ మరియు స్ప్రింక్లర్ లు సబ్సిడీ పై అందిస్తున్నట్లు తెలియపరిచారు. డ్రిప్పు పరికరాలు అవసరమైన రైతులు సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టు పరిశ్రమ ఫీల్డ్ అసిస్టెంట్ డివి శివ రామయ్య మాట్లాడుతూ మల్బరీ షెడ్ కి ఫుల్ కాస్ట్ 4,50,000 కు గానూ, 3,50,000 సబ్సిడీ ఒసి, బిసిలకు , ఎస్ సి, ఎస్టి రైతులకు 4,05,000 శాతం సబ్సిడీ ఉందని రైతులు వినియోగించుకోవలసిందిగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నేకునాంబాద్ సర్పంచ్ ఆర్లగడ్డ దానమ్మ మరియు చింతలపాలెం, నేకునంబాద్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడే బంగారుపాళ్యం లో ఘనంగా ఎన్. పీ. పృద్వి జన్మదిన వేడుకలు



బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 09

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, మండల టిడిపి అధ్యక్షులు భాస్కర హోటల్ అధినేత ఎన్.పీ. జయప్రకాష్ నాయుడు కుమారుడు నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్.పీ. పృద్వి జన్మదిన వేడుకలు బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహింస్తారని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ తెలిపారు. మండల టిడిపి కార్యాలయంలో 10 వ తేది గురువారం ఉదయం 10 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకోవాలని, మొగిలీశ్వర దేవాలయంలో పూజలు అనంతరం, మొగిలి నుండి బంగారుపాళ్యం పార్టీ ఆఫీస్ లో అనంతరం కేక్ కటింగ్, మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడునని, తదుపరి మధ్యాహ్నం మార్కెట్ యార్డ్ ( మామిడి కాయల మండి ) 12:30 గంటలకు భోజన కార్యక్రమం ఉంటుందని మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ తెలియజేశారు. మండలంలోని ప్రతి పంచాయతీ గ్రామాల నుండి ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తప్పక హాజరు కావాలని, మండల టిడిపి అధ్యక్షులు ఎన్.పీ. జయప్రకాష్ నాయుడు కోరారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ




బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 09 :

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం 7వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయదారులుగా వరలక్ష్మి (మోక్షగుండం ) శ్రీనివాస శర్మ (డ్రైవర్ స్వామి) తగ్గువారిపల్లె వారు అమ్మవారికి అలంకరణలు చేసి వారి కుటుంబం తరఫున మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి అన్నప్రసాదాలు చేపట్టారు. చుట్టుపక్కల వారు అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు, శివలింగయ్య, రామ్మూర్తి నాయుడు, సుబ్బానాయుడు, వేణుగోపాల్ నాయుడు, శంకరయ్య, తులసి, మురళి, ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు

## కాత్యాయని దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 09

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు 7వ రోజు కాత్యాయని దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఈ కౌన్సిలర్ సభ్వత్వం ఎందుకు రద్దు కాదు...!?

## ప్రజా సమస్యలపై స్పందించని కౌన్సిలర్లు -ప్రజాధనం లెక్క తేలుతుందా?







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 09**

పదవి ఆలంకారం కాదు.. ప్రజలు అప్పగించిన పదవితో ప్రజాపయోగ కార్యక్రమాలు చేపట్టి వారి హృదయాల్లో నిలిచి నప్పుడే చేపట్టిన ఆ పదవికి సార్ధకత సిద్దిస్తుంది. చిలకలూరిపేట మున్సిపాలిటీలో కొంతమంది కౌన్సిలర్లు పదవిని అలంకార ప్రాయంగానే భావిస్తున్నారు. గెలిచిన వార్డు ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన కౌన్సిలర్లు ప్రజా సమస్యలు చర్చించి, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లవలసిన కౌన్సిలర్లు, కౌన్సిల్ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారు. ఇది తెలిసిన ప్రజలు తాము గెలిపించుకున్న ప్రజాప్రతినిధి తీరుతో విస్తుపోతున్నారు.

**ఆ వార్డుకు కౌన్సిలర్ ఉన్నాడా..?**

ఎవరైనా కౌన్సిలర్ వరుసగా మూడు సమావేశాలకు హాజరుకాకపోతే అతనిని సభ్వత్వం రద్దు అవుతుంది. కాని ఇందుకు విరుద్దంగా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒకటి రెండు సమావేశాలకు మినహా అన్ని హాజరుకాకపోయినా కౌన్సిలర్‌గా కొనసాగటం విచిత్రమే.మాజీ మంత్రి విడదల రజిని మరిది. విడుదల గోపినాథ్ పట్టణంలోని 30వవార్డు నుంచి వైసీపీ నుంచి గెలుపొందారు చిలకలూరిపేట మున్సిపాలిటీ సైతం వైసీపీ కైవసం చేసుకోవడంతో ఇతను 43 సమావేశాలు జరిగితే ఏదో ఒక్క సమావేశానికి మినహా ఏ కౌన్సిల్ సమావేశానికి హాజరుకాలేదు. కాని పుస్తకం ఇంటికి తీసుకువెళ్లి మరీ సమావేశానికి రాకపోయినా సంతకం పెట్టించుకోవడం ఆనావాయితీగా కొనసాగుతూ వచ్చిందని తెలుస్తోంది.. దీంతో ఆయన సమావేశాలకు రాకపోయినా నిబంధనలమేర సమావేశానికి హాజరు అయ్యినట్లే లెక్క. గత ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఈ విషయంపై ఎవరూ నోరు మెదపటానికి సైతం సాహసించలేకపోయారు. మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, వార్డు ప్రజలు కూడా ప్రశ్నించలేకపోయారు. కాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయింది,వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. చైర్మన్ రఫాని సైతం టీడీపీ కండువా కప్పుకున్నారు. పరిస్థితి ఇలా ఉన్నా సమావేశాలకు హాజరుకాని కౌన్సిలర్ గోపీనాథ్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారు..? ఆయన సభ్వత్వాన్ని ఎందుకు రద్దు చేయలేకపోతున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి గణపవరం గ్రామానికి చెందిన కౌన్సిలర్లు పట్టణానికి చెందిన వైసిపి కౌన్సిలర్లు సమావేశాలకు హాజరవ్వడం లేదు వీరిపై కూడా ఎటువంటి చర్యలు లేవు...

**సమస్యలను ప్రస్తావిస్తున్నారా..?**

గడచిన మున్సిపల్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగటం లేదు. ఎజెండా చదవడం, కొంతమంది కౌన్సిలర్లు మాత్రమే తమ వార్డుల్లో ఉన్న సమస్యలు ప్రస్తావించటం ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన అంశాలకు పేడ చెవిన పెట్టి సమావేశాన్ని ముగించటం ఆనవాయితీగా వస్తుంది. ఎజెండాలోని అంశాలను అధ్యయనం చేసి చర్చ జరగాలన్న లక్ష్యంతోనే కౌన్సిల్ సభ్యులకు ముందుగానే సమావేశపు ఎజెండా అందిస్తారు. అత్యధిక మంది కౌన్సిలర్లు ఎజెండాలో పొందుపరిచిన అంశాలను కనీసం పరిశీలించటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రతి సమావేశం కూడా తూతూ మంత్రంగా కొనసాగి ముగుస్తోంది. ఎప్పుడైతే కౌన్సిల్ సభ్యులకు అవగాహన లేదో, ప్రశ్నించే తత్వం కొరవడిందో ప్రజా సమస్యలు పరిష్కారం కావు. అధికారుల్లో సైతం జవాబుదారి తగ్గుతుంది. . ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమావేశాల్లో సమస్యలు ప్రస్తావించని కౌన్సిల్ సభ్యులే ఎక్కువగా ఉన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వారి పదవి అలంకార ప్రాయంగా మిగిలి పోతుందే తప్ప, ప్రజల్లో గౌరవం ఉండదు.

**ప్రజాధనం లెక్క తేల్చరా... ?**

మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగులు ఈ కౌన్సిల్ పదవి కాలంలోనే అవినీతికి పాల్పడ్డారు. లక్షలాది రూపాయాల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి వారి అవసరాలకు వాడుకున్నారు. ఈ విషయాలు వెలుగులోకి రాగానే కొన్నిరోజులు హడావిడి చేశారు. కౌన్సిల్ సమావేశాల్లో కొంతమంది కౌన్సిలర్లు కూడా దీనిపై ప్రస్తావించారు. అయితే ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగి అవినీతి విషయంలో ఆమెను విధుల్లో తొలగించారు. కొంతమేర ఆమె నుంచి డబ్బులు రికవరీ చేయగలిగారు. మిగిలిన డబ్బు సంగతి మరిచిపోయారు. మరో ఉద్యోగి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు. . ఉద్యోగిని సస్పెండ్ చేశారు. అతని వద్ద డబ్బు రికవరీ చేయలేకపోయారు. కౌన్సిల్ సమావేశాల్లో ఎవరైనా కౌన్సిలర్లు ఇదే అంశం ప్రస్తావించినప్పుడు విచారణ జరుగుతుందని, ఈ అంశం ఉన్నతాధికారుల వద్ద ఉందని చెప్పి సమాధానం దాటవేయడం జరుగుతంది. కౌన్సిల్ సభ్యులే ఈ విషయంపై గట్టిగా పోరాడితే ప్రజాధనం తిరిగి మున్సిపాలిటీకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ అంశంపై కౌన్సిల్ సభ్యుల ఉదాసీనత మరో అవినీతికి కారణం అయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా ముగియనున్న పదవి కాలంలో కౌన్సిల్ నిర్మాణాత్మక పాత్ర పోషించి, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల్లో నిలిచి పోతారని ఆశిద్దాం..

## కలశాలతో గ్రామోత్సవం నిర్వహించిన ఆర్యవైశ్య మహిళలు

**దసరా నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా బుధవారం భక్తులకు సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత -పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్యవైశ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబరు 9**

దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం కొమరోలు లోని ఆర్యవైశ్య యువతులు, మహిళలు కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. బుధవారం ఉదయం ఆర్యవైశ్య యువతీ యువకులు, మహిళలు కలశాలతో గ్రామ వెలుపలకు చేరుకుని అక్కడ శుద్ధమైన నీటితో కలశాలను నింపుకొని మేళ తాళాలతో పట్టణంలోని వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా ఆర్యవైశ్యులు కలశాలకు స్వాగతం పలుకుతూ కాయ కర్పూరం సమర్పించి పూజలు చేశారు. అనంతరం కలశాలను వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి చేర్చగా ,అక్కడ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు .సాయంత్రం వాసవి మాత సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతి దేవి అలంకారానికి అవసరమైన పట్టు చీరను రాచమల్ల జయశంకర్ ,లీలావతి దంపతులు సమర్పించారు. పూజా సామాగ్రిని ఉపాధ్యాయుడు దర్శి నారాయణ ,పరమేశ్వరి దంపతులు వారి కుటుంబ సభ్యులు సమర్పించారు. ఫోటో రైట్ అప్ కొమరోలు పట్టణంలోని వీధులలో కళాశాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న యువతులు మహిళలు.

**కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడమే**

## వైసీపీ అధినేత జగన్ నైజం...

**వరద ఖర్చుపై వైసీపీ దుష్ప్రచారం -అబద్దాలను నిజం చేయాలని గోబెల్స్ ప్రచారం...**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 09**

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారని, సోషల్ మీడియా,తమ నీలి మీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ 100 రోజుల పాలనలో ప్రజాభిమానం చూరగొని, వరద బాధితులకు అండగా నిలబడి సాయం అందించిన కూటమి ప్రభుత్వం పై విష వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. అబద్దాన్ని పదే పదే ప్రచారం చేసి నిజం చేయాలని.. గోబెల్స్ ప్రచారం చేస్తూ వైసీపీ అధినేత జగన్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

**వరద ఖర్చుపై వైసీపీ దుష్ప్రచారం..:** వరద బాధితులకు ఆర్థిక సాయంపై, ప్రభుత్వంపై వైసీపీ బురదజల్లి లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తుందని బాలాజి ఆరోపించారు. వరద ముంపు సమయంలో సహాయక చర్యలు, ముంపు తర్వాత అందించిన నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పని చేసిందో ప్రజలందరికీ తెలుసని, విమర్శ చేసే వైసీపీ నాయకులు కాస్త ఇంగితంతో ఆలోచించి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. వరదల్లో నష్టపోయిన బాధితులకు రూ.కోటి విరాళం ప్రకటించిన జగన్ ఇంతవరకూ దానిని ఎవరికీ ఇవ్వలేదని , వైసీపీ నాయకులెవ్వరూ కనీసం వరద సాహాయక చర్యల్లో పాల్గొనలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఉదారంగా సాయం చేసి మంచి పేరు తెచ్చుకోవడాన్ని జగన్ భరించలేకపోతున్నారని వెల్లడించారు . తన హయాంలో వైసీపీ రంగులు వేయడానికి రూ. 3,000 కోట్లు దుబారా చేసిన విషయం జగన్‌కు గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు పైసా ఖర్చు చేయకపోయినా రూ. 23కోట్లు ఖర్చు చేశారని దుష్ప్రచారం చేయడం జగన్‌కే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కమ్మవారి పాలెం గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రీ రాజశేఖర్**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 09**

రూరల్ మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మాత పోలేరమ్మ అమ్మవారి దేవాలయం నందు పోలేరమ్మ అమ్మవారు పోతురాజు స్వామివారు, విమాన శిఖరం మరియు సింహ వాహన ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి,తీర్థ ప్రసాదములు స్వీకరించిన శాసన మండలి సభ్యులుమర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య వారికి సాదర స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు వారి వెంట చాపలమడుగు రామకృష్ణ ,మాలెంపాటి సత్యనారాయణ , గడిపూడి పవన్ కుమార్ ,యలమంచిలి లీల ప్రసాద్ ,చాపలమడుగు రామారావు, చాపల మడుగు పృథ్వి తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య పనులను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు

**వర్షాలు కురిసే అవకాశం**

**మురుగు కాల్వలు శుభ్రం చేయాలి...**






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 09**

పట్టణంలో చేపడుతున్న పారిశుధ్య పనులను బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు పరిశీలించారు. పట్టణంలోని వడ్డీ పాలెం,రాగన్న పాలెం ప్రాంతం లోని అవుల దొడ్డినీ సందర్శించారు,తదుపరి ఆయా ప్రాంతాలలో మురుగు కాలువలను పరిశీలిం చారు. కాలువలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని సూచించారు. వర్షాలు కురిసే అవకాశం ఉందని కాలువలన్నీ శుభ్రం చేసి ఉంచాలని, లేదంటే వరదనీరు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తీసిన చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించాలని సూచించారు.

## మూడేళ్లుగా అవకతవకలు జరుగుతున్నా ఎందుకు పసిగట్టలేదు?

### చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును సందర్శించిన ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ అక్టోబర్ 09:**

ఐసీఐసీఐ బ్యాంకుల్లో మూడేళ్లుగా భారీ ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్న యాజమాన్యం, ఉన్న తాధికారులు ఎందుకు పసిగట్టలేక పోయారని సూటిగా ప్రశ్నించారు చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జరిగిన అక్రమల్లో స్థానిక బ్రాంచి సిబ్బంది ప్రమేయం కూ డా ఉన్నట్లు కనిపిస్తోందని, సెప్టెంబర్‌లో కూడా డిపాజిట్లు గల్లంతు ఘటనే అందుకు నిదర్శనం అన్నారు. ఇది పూర్తిగా బ్యాంకు వైఫల్యంగానే కనిపిస్తున్న నేపథ్యంలో ఎట్టిపరిస్థితుల్లో బాధితు లు ఎవరికి అన్యాయం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కొన్నిరోజులుగా తీవ్ర వివాదంలో ఉన్న చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. బ్యాంకు మేనేజర్ మోసానికి రోడ్డునపడ్డ బాధితులు, బ్యాంకు సిబ్బంది మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన మేనేజర్, గోల్డ్ అప్రైజర్ మోసానికి ఖాతాదారులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ బ్రాంచ్‌ల్లో అవకతవకలు జరిగాయన్నారు. 3ఏళ్ల క్రితం చిలకలూరిపేట నుంచి బదిలీ అయినా ఈ సెప్టెంబర్ 23న ఒక ఎన్నారైకి సంబంధించిన రూ. 10 లక్షలు డిపాజిట్‌ను మా జీ మేనేజర్ తీసుకుని వెళ్లడం విస్మయం కలిగిస్తోందన్నారు. ఎన్‌ఆర్‌ఐలతో పాటు పెళ్లిళ్లు, ఇళ్లు, ఇతర అవసరాలకు దాచిపెట్టుకున్న వాళ్లను నమ్మకాన్ని ఇంతగా దెబ్బతీయడం బాధ కలిగిస్తోం దన్నారు. ఇప్పటివరకు 100 మంది బాధితులు వచ్చారని, 76 మంది ఫిర్యాదు చేశారని ఆర్‌ఎం చెప్పారన్నారు. ఇంకా కొందరికి తెలిసుండదని, మీడియాలో చూడనటువంటి వాళ్లు, ఇంకా తమ డబ్బు, బంగారం భద్రంగా ఉందని అనుకుని ఉంటారని, తెలిసేకొలది రోజురోజుకు బాధితులు బయటకు వస్తున్నారని తెలిపారు. మొత్తం వ్యవహారాన్ని అనుమానం రాకుండా మూడేళ్లు మేనేజ్ చేశారంటే ఈ బ్రాంచ్‌లో కూడా వారికి సహకరించబట్టే సాధ్యమై ఉండొచ్చన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఏది ఏమైనా ఆధారాలున్న ప్రతిఒక్కరికీ నగదు చెల్లించమని ఐసీఐసీఐ ఉన్నతాధికారులు చెప్పారని ఆర్‌ఎం తెలిపారన్నారు. ఆధారాలు లేకుండా ఎవరైతే నగదు ఇచ్చారో వాటిపై కూడా విచారణ జరిపిస్తామని చెప్పారన్నారు. బ్యాంకుపై ఒత్తిడి తెచ్చి వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఇటువంటి మోసాలు జరిగినప్పుడు చిన్న, సన్న, మధ్య తరగతి ప్రజలు నష్టపోతారని, ఈ డబ్బులు రాకపోతే బండి ముందుకు కదల్లేదు కాబట్టి బ్యాంకు భరించాల్సిన అవసరం ఉందన్నారు. కేసును సీఐడీకి అప్పగించామని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో తాను కూడా మాట్లాడతానని చెప్పారు. ఇది తప్పకుండా సీబీఐకి కూడా వెళ్లాల్సిన అవసరం ఉందని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఐసీఐసీఐలో జరిగిని మోసాలు, గోల్‌మాల్‌పై విచారణ జరపాలని కోరుతామన్నారు. ఎన్ని కోట్లు మోసం చేశారనేది కొద్దీరోజులుపోతే గాని తెలిసే అవకాశం లేదన్నారు. రూ.వందల కోట్లలో మోసానికి పాల్పడినట్లు తనకున్న సమాచారాన్ని బట్టి చెబుతున్నానన్నారు. ఏదీ ఏమైనా బాధితులందరికీ ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగే వరకు వారి పక్షాన తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## పారిశుధ్యం, తాగు నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దు

**మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ..**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 09**

పట్టణంలోని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాల మేరకు గుర్రాల చావడి రైస్ మిల్ ఎదురు, మద్ది నగర్ మదర్సా నందు, ఉన్నటువంటి మంచినీటి పైప్ లైన్ లీకులను పరిశీలించిన అనంతరం తాషాబజార్ మెయిన్ రోడ్డు,చీరాల రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్, గౌడ కళ్యాణ మండపం బోస్ రోడ్డు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను బుధవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫానీ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం , తాగు నీటి సరఫరా విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు ,ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరిముల్లా, వీరాంజనేయులు, తన్నీరు వెంకట్రావు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 09 :**

చిలకలూరిపేట పట్టణంలో దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని, 24వ వార్డ్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవా లయం నందు వేదపండితులు పూర్ణకుంభంతో ఆహ్వానించడం జరిగింది, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

## నిబంధనలకు విరుద్ధంగా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఎస్సై కే విజయ్ కుమార్





**దొనకొండ అక్టోబర్ 09 పెన్ పవర్**

మండలంలోని ఆటోలు నడుపుతున్న వారిని పిలిపించి దొనకొండ రైల్వే స్టేషన్ సరౌన్ లో ఆటో డ్రైవర్లకు ఆటో ఓనర్లకు కొద్దిపాటి మినీ లారీలను అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో రైల్వే స్టేషన్ సమీపంలో ఆటోలు పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకొని పోవటం మితిమీరి వేగంతో నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లయితే చట్టపరమైన తీసుకుంటామని వారికి పళ్ళు సూచనలు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలలో, ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి వాహనాల్లో ప్యాసింజర్ ను గుంపులు గుంపులుగా ఎక్కించుకోకుండా అర్హత కలిగిన పత్రాలను బండ్లోనే ఉంచుకోవాలని అన్నారు. ప్రజల ప్రాణాలు ఎంతో ముఖ్యమైనవని నియమిత సంఖ్య కంటే ప్రయాణినులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారాణాలు కాకుడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఓనర్లు మరియు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొంటున్నారు.

# ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను ఈనెల 10వ తేదీ నాటికి కలెక్టరేట్ కి అందించాలి





## జిల్లా జాయింట్ కలెక్టర్

**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 09 :**

జిల్లా లో ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను ఈనెల 10వ తేదీ నాటికి కలెక్టరేట్ కి అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, ఆర్డీఓ లను, తహసీల్దార్ లను ఆదేశించారు.. బుధవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన నివేదికలపై సంబంధిత అంశాలపై జేసీ మండలాల వారీగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ జిల్లాలో ఫ్రీ హోల్డ్ చేసిన భూములకు సంబంధించిన మండలాల వారీగా సమగ్ర వివరాలను ఈనెల 10వ తేదీలోపు ఆర్డీఓ ల ద్వారా కలెక్టరేట్ కి అందించాలని ఆదేశించారు. సీసీఎల్ఏ ద్వారా ప్రతి మండలానికి అందిన వివరాల మేరకు మొత్తం విస్తీర్ణం, ట్రాన్సేక్షన్స్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాంశాలన్నింటినీ పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మా- 4, 5 లను పూరించి ఎక్సెల్ షీట్ లో అప్లోడ్ చేయాలని కోర్టు కేసులు, డబుల్ ఎంట్రీ లు, పి ఓ టి ఇలా ఎటువంటి రిమార్క్స్ ఉన్న అందులో చూపాలని ఆదేశించారు.ప్రతి మండలం వారీగా ఫ్రీ హోల్డ్ లో ఉన్న భూముల్లో సర్వే నెంబర్లు,అనుభవం లో ఉన్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని నివేదికలను ఇవ్వాలని తహసీల్దార్ లను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ బి.పుల్లయ్య, కుప్పం, నగరి, చిత్తూరు ఆర్డీవోలు శ్రీనివాస రాజు, వెంకట్ రెడ్డి శ్రీనివాసులు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపిఓ శ్రీధర్ రెడ్డి**







**కావలి : పెన్ పవర్ అక్టోబర్ 9**

కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం కావలి డివిజన్ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కమిషనర్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు డివిజన్ వారిగా అందరి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామపంచాయతీ స్థాయిలో ఆ గ్రామంలో ఉన్నటువంటి సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు మొత్తం సెకండ్ అక్టోబర్ 2024 వరకు అందుబాటులో ఉన్న మొత్తం నిధులు అక్టోబర్ 2024 నుండి మార్చి 2025 వరకు రాగల అంచనా నిధులు వివరాలు తయారు చేసుకోవడం సంబంధిత నిధులతో రాబోయే ఆరు నెలల్లో చేపట్టాల్సినటువంటి విజిబుల్ అసెంట్స్ పనులను గుర్తించడం గ్రామపంచాయతీ స్థాయిలో తక్కువ నిధులతో ఎక్కువగా ప్రజలకు ఉపయోగకరమైనటువంటి వినూత్నమైనటువంటి పనులను గుర్తించి ఆ పనులను గ్రామపంచాయతీ నిధులను ఖర్చు చేసే విధంగా కార్యచరణ రూపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ రమేష్, కావలి డివిజన్ పంచాయతీ అధికారి రాధా మాధవి లత, ఈవో పీఆర్డి శ్రీదేవి,ఏవో సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్ ఆధ్వర్యంలో భాజాపా పార్టీ కార్యాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హోమం




**శ్రీ కాళహస్తి – పెన్‌పవర్, అక్టోబరు 09**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో బుధవారం నాడు శ్రీ కాళహస్తి భాజాపా పార్టీ కార్యాలయం నందు శ్రీ శ్రీ దుర్గ దేవి హోమం నిర్వహించారు. తదుపరి అందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శ్రీ శ్రీ దుర్గా దేవి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని హోమాలు, దుర్గా దేవి పూజలు తన స్వగృహంలో, పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగిందని కోలా ఆనంద్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోలా విశాలాక్షీ, కోలా గోవర్ధన్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు, భాజాపా తొట్టంబేడు మండలం అధ్యక్షుడు వేదం కృష్ణయ్య, పిల్లారీ బత్తినయ్య, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాణిపాకం గ్రామదేవత కాళికాంబ ఆలయంలో చండీ హోమాన్ని భక్తులు విజయవంతం చేయండి : సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి

**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 09 :**

ఈనెల 10వ తేదీన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం సన్నిధిలో ఉన్న కాణిపాకం గ్రామదేవత కాళికాంబ ఆలయంలో నిర్వహించే చండీ హోమాన్ని భక్తులు విజయవంతం చేయాలని దీక్షితులు రాజేష్ స్వామి, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి 7.30 లకు మీడియాకు వెల్లడిస్తూ ఇష్టకామ్యార్థ సిద్ధి పొందడానికి చండీ హోమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ హోమంలో పాల్గొంటే రాష్ట్ర ఐశ్వర్యాలు సుఖసంతోషాలు సకల సౌభాగ్యాలు సిద్ధిస్తుందని తెలిపారు. గురువారం ఉదయం శరన్నవరాత్రి లో భాగంగా అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం ఘనంగా నిర్వహిస్తారని, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

**పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 9**

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఆయన పొదిలి పట్టణంలోని జన బస్టాండ్ సెంటర్ లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు అలాగే సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి కేసులు నమోదు చేశారు అదేవిధంగా వాహనదారులకు ప్రమాదాల పట్ల సిఐ వెంకటేశ్వర్లు సరైన అవగాహన కల్పించారు వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు తోపాటు పొదిలి ఎస్ ఐ వి వేమన, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన బుర్రా

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 9**

సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెతో పలు విషయాలు చర్చించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పూజకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తోకల కొండయ్య, పరిటాల వీరస్వామి తదితర వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

